


# రాగకౌశిలు

*** చంద్రం ***

**చిన్నప్పటినుండి చదువు చెప్పించి పెద్దచేసినందుకు నీవు మాకిచ్చే ప్రతిఫలం ఇదేనా! అన్నాడు అన్నయ్య. శేఖర్ నిశ్చయం మట్టుకు మారలేదు...**

ప్రకృతి ప్రశాంతంగా పవ్వళించింది. ఆకాశం మహాత్ముల హృదయములా, స్వచ్ఛంగా, ప్రశాంతంగా, నిర్మలంగావుంది. పున్నమనాటి నిండు చంద్రుడు పండువెన్నెల్ని కురుపిస్తున్నాడు. ఆకసములోని తారల్ని లెక్కబెడుతూ ఆలోచిస్తున్నాడు శేఖర్. ఎదురుగా వరండాలో పేపర్ను కాబోలు తిద్దుతూంది ఇందిర. అప్రయత్నంగా ఆమెకేసి చూశాడు శేఖర్. ఆమెను చూస్తూవుంటే అతని గత జీవిత స్మృతులు స్మృతిపథంలో మెదిలాయి.

చిన్నప్పుడే తను వాళ్ల అమ్మగారికి అమ్మ వాళ్ళ

తను కురిపించే వదిన లేర్పారు. చిన్నప్పటినుండి తనకు బీదతనమంటే ఏమిటో తెలియకుండా పెంచాడు అన్నయ్య. తను చిన్నప్పటినుండి చాల చురుకైనవాడని అందరూ అనుకునేవారు. హైస్కూలు చదువుదాక తమ వూరిలోనే గడిచింది కాలేజీలో చదువుదామన్న వెర్రి ఉబలాటం వుండేది ఆ రోజులలో తనకి. వదిన ప్రోద్బలంచేత తన ఇష్టాన్ని కాదనలేక కాలేజీలో చేర్పించాడు తనని అన్నయ్య.

కళ్ళెంలేని గుర్రంలా పరుగిడుతూంది కాలం. కాలేజి చదువులో ఐదవ మైలు రాయి. అది తను ఎం. ఎస్. సి. మొదటి సంవత్సరం చదువుతున్న దమకున్న దినాలు ఒక్కొక్కప్పుడు జీవితంలో అనుకోని సంఘటనలు తటస్థపడతాయి. తను వూహించనైనాలేదు. తనకు ఇందిరతో పరిచయమవుతుందని.

ఇందిరకు "నా" అనే వాళ్ళెవరూ లేరు చిన్నప్పుడే గోదావరితల్లి ఆగ్రహానికి ఆహుతైనారు ఇందిర తల్లిదండ్రులు. జీవితంలో చాలా అనుభవాల్ని ఆకళింపు చేసుకుంది ఇందిర.

కాలేజి వార్షికోత్సవ సందర్భంలో పరిచయమైంది ఇందిరకి తనకి. స్వయంకృషిమీద కష్టపడి చదువుకుంటూంది. కుట్లుకుట్లీ, ట్యూషను చెప్పుకుంటూ స్కాలరుషిప్పులు సంపాదించుతూ ఆనర్సువరకు వచ్చింది ఇందిర.

ప్రపంచంలో ఓ విచిత్రం. కొందరు వ్యక్తుల్ని ముఖం చూడగానే ఇష్టం వచ్చుతారు మనకి మరి కొందర్ని చూస్తే ఎందుకో ఏదో ద్వేషభావం రగులుతుంది. దీనికి కారణం ఏమిటో ఎవరికీ తెలియదు. ఏ మానసిక శాస్త్రవేత్త మేధస్సుకూ



ఇందిరతో పరిచయం తనలో ఓ తెలియని ఉత్సాహం కలిగించింది. చదువులో చురుకుదనం, ప్రవర్తనలో నిండుదనం ఎప్పుడూ అమాయకంగా నిండుకుండలా గంభీరంగావుండే ఇందిరఅంటే తనకు చాలా అభిమానం. తనకో రకమైన యిష్టం.

కాలేజి వార్షికోత్సవ సందర్భంలో అయిన పరిచయం పురస్కరించుకొని అప్పుడప్పుడు అడపా దడపా మాట్లాడుకునేవారు తామిద్దరు. ఆ పరిచయం స్నేహంగా మారింది. ఆ స్నేహం ప్రేమగా రూపొంది. తమిద్దరిమధ్య ఓ ఆకర్షణ ఏర్పరచింది. ఆ స్నేహమే తమిద్దర్ని విడిపోకుండా చేయగలిగింది. సంవత్సరాంత పరీక్షలు అయిపోయాయి. ఆరోజుతో ఎవరి వూళ్ళకు వాళ్ళు వెళ్ళిపోతారు. ఆ సాయంత్రం కాలేజి గార్డెనులో కలుసుకున్నాడు తను ఇందిరను.

"ఇందిరా! నేను రేపు మా వూరికి వెళ్ళిపోతున్నాను."

ఇందిర మొహంలో ఏదో విషాదరేఖ అలుముకుంది, నిశ్శబ్దం పరిపాలించింది కాసేపు తమిద్దరి మధ్య.

"ఏం మాట్లాడవేం ఇందిరా! ఆ మూగనోమేమిటి?" అన్నాడు తను.

"ఏమని మాట్లాడను?" అంది ఇందిర విచ్చిన నందివర్ధనం పువ్వులా తెల్లగా దానిమ్మ పండు గింజల్లా మెరిసింది ఆమె పలు వరుస.

"అంత బేలనై పోతావేం ఇందిరా! ఎన్ని రోజులు రెండు నెలలేగా ఈ సెలవుల్లో మా అన్నయ్య వదినెల్ని ఒప్పించి తప్పక మన ఇద్దరి వివాహానికి ఏర్పాటు చేస్తాను" అన్నాడు తను.

"ఏమోనండి మీ వాళ్ళు ఒప్పుకుంటారా మన వివాహానికి నేను మీ కులందాన్ని కానుకదా!" అంది ఇందిర దిగులుగా. అనాదిగా వస్తున్న ఆచారాలు జ్ఞప్తికితెస్తూ.

"నేను చేసుకున్న నిశ్చయము మారదు ఇందిరా! ఎవరు యత్నించినా మారదు నా విషయం. తప్పక నిన్ను పెళ్ళాడుతాను ఇందిరా!" అంటూ ఆమె చేతిలో చెయ్యి వేశాడు సూర్యభగవానుడు తమిద్దర్ని సుఖంగా వుండమని ఆశీర్వదిస్తూ, పశ్చిమ లోకాలను పరిపాలించబోయాడు. ఇందిరతో వీడ్కోలిచ్చి తమ వూరు చేరుకున్నాడు తను.

ఆ సెలవుల్లో తనకి ఎన్నో సంబంధాలు వచ్చాయి. కట్నం ఎక్కువ యిస్తామని, విదేశాల కంపుతామని, విదేశాల్లో చదివే ఖర్చు తామే భరిస్తామని, పట్నంలో మేడ లిస్తామని ఎన్నో రకాలుగా వచ్చారు. తాను అన్నిటికి మౌనంగానే వున్నాడు. తను ఇందిరకు ద్రోహం చేయలేడు. తన మనస్సు ఎప్పుడో ఇందిరకి అంకితమైపోయింది. తన హృదయంలో ఇందిరకు తప్ప మరెవరికి స్థానం లేదు. ఈ నిశ్చయం ఇక మారదు.

తన అన్నయ్య ప్రాణ స్నేహితు డొకడు తన అన్నగారితో బంధుత్వం కలుపుకుందామని, ఆయన కూతుర్ని తనకు యివ్వడానికి వచ్చాడు. అన్నయ్య తనతో విచారించాడు. "చదువుకున్న పిల్ల, సంప్రదాయంగల కుటుంబము, చక్కని చుక్క, కట్నం ... స్తాడు" ఏమంటావు అన్నాడు అన్నయ్య తనతో.

...కి సంబంధము ఇష్టంలేదు" అని మాత్రం

# రాగరేఖలు

అనగలిగాడు తను. చిన్నప్పటినుండి అన్నయ్య అంటే ఓవిధమైన భయం, గౌరవం వుండటం వలన.

"ఏం! ఎందుకిష్టంలేదు. ఏదో ఆలోచించుకొని చేసుకుంటానన్న నిర్ణయం రేపు చెప్పు" అంటూ ఆయన వెళ్ళిపోయాడు.

తన అన్నయ్యది మొండిపట్టు. తను అన్నదే కావాలన్న రకం. ఇందిర విషయం చెప్పితే సపేమిరా ఒప్పుకోడు అన్నయ్య. ఏం చేయడం అన్న ఆలోచన తనకు. మనస్సు కలవరపడసాగింది. హృదయం కకావికలు కాసాగింది. ఆరాత్రి వదిన ఈ విషయాన్ని తనతో కదిపింది.

"బాబూ! అన్నయ్య చెప్పిన సంబంధం ఎందుకు ఒప్పుకోలేదు. తొందరగా పెళ్లి చేసుకొని నా ఈ ఒక్క కోరిక తీర్చు నాయనా" అంది. చిన్నప్పటి నుండి వదిన అంటే తనకో విధమైన చనువు ఆపేక్ష, అప్యాయత, ప్రేమ, అనురాగం ఉండటం వలన ఇందిరతో పరిచయం, ఆమెతో స్నేహం, ఆమెకు ఇచ్చిన మాట అన్నీ చెప్పాడు తను వదినతో.

"కాని బాబూ! ఒకటే కొరత. ఆమె మన కులం కాదు. ఆమెను పెళ్ళి చేసుకుంటే సంఘం మనల్ని వేలెత్తి చూపుతుంది. సంఘంలో మనం తలెత్తుకు తిరుగలేం. పూర్వంనుండి వస్తున్న ఆచారాల్ని, సంప్రదాయాల్ని కాదనటం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తాయో నీకు తెలియందికాదు. ఆలోచించు నాయనా" అంది వదిన

కులం లేకుంటే ఏం వదినా! ఆమెకు గుణం వుంది. రూపం వుంది. చదువుకుంది. అదీగాక అన్ని విధాల ఆమె నాకు నచ్చింది. నా హృదయంలో ఆమెకు చోటిచ్చాను. ఆమెను తప్ప మరొకర్ని పెళ్ళాడను. ఎలాగైనా అన్నయ్యను సముదాయించి చెప్పు వదినా" అని ప్రాధేయపడ్డాడు తను.

వదిన మనస్సు కరిగింది. తన విషయం గ్రహించింది. సరే అలాగే మీ అన్నయ్యతో చెప్తాను' అంది వదిన.

ఆరాత్రి అన్నయ్యతో ఈ విషయం కదిపింది వదిన. అన్నయ్య మండిపడ్డాడు. చండశాసనుడయ్యాడు. వెంటనే తన దగ్గరకువచ్చి "ఇదా నీవు చేసే ఘనకార్యం! చిన్నప్పటినుండి చదువు చెప్పించి పెద్ద చేసినందుకు నీవు మా కిచ్చే ప్రతిఫలం" అంటూ తమ కుల గౌరవం, వంశ మర్యాద ఏకరువు పెట్టాడు. తను ఖాయం చేసిన సంబంధం చేసుకోక తప్ప" దన్నాడు అన్నయ్య. తను మాట్లాడక మౌనంగా నిల్చున్నాడు.

"ఏం మాట్లాడవేం" అంటూ మండిపడ్డాడు.

"నా నిశ్చయం ఇక మారదన్నయ్యా. ఒకవేళ వివాహం చేసుకుంటే ఆమెనుతప్ప మరెవ్వరి: చేసుకోను" అన్నాడు తను.

వదిన ఎన్నో విధాల నచ్చజెప్పింది అన్నయ్యకి. మరిది ఇష్ట ప్రకారమే కానివ్వండి అని బ్రతిమా

(59వ పేజీ చూడండి)




"మగవారికి మాత్రమే"లో అన్నీ అవును లేవచ్చినట్టున్నాయి-
లెగ ఫోజులు కొడ్తున్నాడు - చూడవే!

-చిత్రకారుడు: బి. జి. వి. నరసింహారావు, (విశాఖపట్నం

# రాగరేఖలు

(10-పేజీ తరువాయి)

లింది. అన్నయ్య అసలే వినలేదు.

"అయితే నీ పట్టు విడవవన్నమాట. అలా అయితే ఇక నీకు నాకు సంబంధములేదు. నీవు నా తమ్ముడివి కావనుకుంటాను" అంటూ వెళ్ళిపోయాడు. తన అభిమానం దెబ్బతింది. ఏమి చేయడానికి తోచక వెంటనే ఆ రాత్రి పట్నం వచ్చేశాడు

మనశ్శాంతికోసం అటూ ఇటూ తిరిగాడు. మనస్సులో వెయ్యి ఆలోచనలు. సినిమాకు వెళ్ళితే నన్నా మనస్సు ప్రశాంతంగా వుంటుందని సినిమాకేసి వెళ్ళాడు. త్రోవలో ఇందిర ఎదురైంది.

"ఇదేమి శేఖర్. ఎప్పుడు రావడం ఇంటినుంచి. అంతా కులాసాయేనా! అలా వున్నావేం. పద రూంకి".

"ఆ ఏంలేదు. కాస్త పనుండి నిన్ననే వచ్చాను" అంటూ ఆమెవెంట నడవసాగాడు

ఆమె తనను రూంకి తీసుకెళ్ళి నెమ్మదిగా అన్ని విషయాలు తెలుసుకుంది.

"ఎంత పని చేశావ్ శేఖర్! నాకోసం నా జీవితంలో ఇంతేరాసివుంది కాబోలు. అనవసరంగా మీ వాళ్ళతో గొడవ పెట్టుకున్నావు" అంది ఇందిర.

"ఏం చేయను ఇందిరా! నాకా క్షణంలో ఏమీ తోచలేదు. తెగించి ఇలా వచ్చేశాను అంతే" అన్నాడు తను.

"ఇప్పటికైనా మించిపోయింది ఏమీలేదు శేఖర్. వెంటనేవెళ్ళి మీ వాళ్ళు నిశ్చయించిన సంబంధం ఒప్పుకో" అంది ఇందిర.

తను ఆశ్చర్యపోయాడు. "ఏం నేనంటే నీ కిష్టంలేదా ఇందిరా! అలా మాట్లాడతావేం" అన్నాడు తను.

"అదికాదు శేఖర్. అనవసరంగా మీ వాళ్ళతో ఈ గొడవ ఎందుకా అని" అంది ఇందిర.

"ఏదీ కాదు. నా నిశ్చయం ఇక మారదు ఏలా జరగాల్సివుంటే అలా జరుగుతుంది. ఇక ఆ విషయం యెత్తకు ఇందిరా!" అన్నాడు తను.

తనను మార్చడం ఎవరితరంకాదు అనుకుంది కాబోలు ఇందిర మౌనంగా వుండిపోయింది.

ఆ మర్నాడు తనకు ఇందిరకు రిజిస్ట్రారు ఆఫీసులో చట్టబద్ధంగా పెళ్లి జరిగింది. అంతా తమిద్దర్ని పొగిడారు, మెచ్చుకున్నారు, శ్లాఘించారు. సంఘ సంస్కారి అన్నారు. నీలాంటివారు ఇంకా కొంతమందిఉంటే మనదేశం ఎప్పుడో బాగుపడిపోవునన్నారు. తమ ఫోటోలు పేపర్లో పడ్డాయి. మిత్రులు మంచి పనిచేశావన్నారు. పరిచయస్థులు ప్రశంసించారు. అదొక బంగారుకల, తీయని గాథ తా మిద్దరి జీవితంలో అనురాగ రేఖలు.

మళ్లీ కాలేజి తెరిచారు. తనకో పెద్ద సమస్య ఎదురైంది. అన్నయ్య డబ్బు పంపడు. అడగటానికి తనకు అభిమానం అడ్డు వచ్చింది. ఇద్దరి జీవితాలు పోషించాలి అన్నదే చిక్కుగా పరిణమించింది తనకి.

అదృష్టవశాత్తు ఆ కాలేజీలో ఓ లెక్చరరు పదవి




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిస్థితి దర్యాప్తుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.




అతి త్వరలో

కుదుళ్లను బలపరచుటయే గాక, మనోహరమైన నిడుపాటి నల్లని శిరోజములను పెంపొందించును. దీనిలో చేర్చిన ఔషధి సంపత్తివల్ల కేశములు ఊడిపోకుండగను, చుండ్రు లేకుండగను, నెరవకుండగను రీటా కాపాడగలదు.

రీటాను కొబ్బరినూనెలోగాని, మంచినూనెలోగాని కలిపి నిత్యం వాడండి. తప్పకుండా మీ కేశములు నల్లబడతాయి, దీనిని మీరు వాడి, మీ స్నేహితులకు కూడ సిఫార్సు చేయండి.




# రీటా

అందమైన కేశ సంపదకు రక్ష

రీటో కంపెని,
మద్రాసు-1

R-STO

# రాగ రేఖలు

నికి అదృష్టదేవత ఇందిరనే వరించింది. ఫలితంగా ఇందిర లెక్చరర్ అయింది ఎన్నో ఉద్యోగాలకు అప్లయి చేశాడు. ఏదీ దొరకలేదు. ఈ ఏడాది గడుస్తే తన చదువుకో రూపం ఏర్పడుతుంది. తన జీవితానికో బాట ఏర్పడుతుంది కాని చదవడమేలా. అన్నయ్యకు డబ్బుకు ఉత్తరం రాయాలనిపించింది. కాని వెంటనే ఆ ప్రయత్నం విరమించుకున్నాడు ఇందిర తన అవస్థ గమనించింది కాలేజిలో చదవమంది. కాని తను తన భార్య సంపాదించిన డబ్బుతో చదవడమంటే అతి హేయంగా కనిపించింది. సంఘం తనని వేలెట్టి చూపుతుందనుకున్నాడు.

"వద్దు ఇందిరా! నాకేదో ఉద్యోగం దొరకక పోదులే" అన్నాడు తను.

"మరేం అనుకోను శేఖర్. ఈ ఒక్క ఏడాది గడుస్తే మన జీవితాలు ఓ తెరిపిన పడతాయి. సంఘానికి భయపడి మనం ఏపనీ చేయలేం చదువు అంటూ బలవంతం చేసింది ఇందిర.

చూస్తుండగానే రోజులు, వారాలుగా వారాలు మాసాలుగా మాసాలు సంవత్సరాలుగా గడిచాయి. తను మొదటివాడుగా ఉత్తీర్ణుడయ్యాడు. తనకు ఆ కాలేజీలోనే ఉద్యోగం దొరికింది

కాలచక్రం ముందుకు సాగిపోతూవుంది. తమ జీవితాలు సాఫీగా నడుస్తున్నాయి అప్పుడప్పుడు వదిన ఉత్తరాలు రాసేది—అన్నయ్యకి శరీరం బాగుండడంలేదని. ఓరోజు హఠాత్తుగా టెలిగ్రాం వచ్చింది వదిన దగ్గరనుండి అన్నయ్యకు తీవ్రంగా వుందని వెళ్దామా వద్దా అని ఆలోచిస్తున్నాడు తను "వెంటనే వెళ్దాం పదండి" అంటూ ఇందిర బలవంతం చేసింది. వెంటనే ఇందిరతో సహా తమ వూరికి వచ్చేశారు.

అన్నయ్య శరీరం ఏం బాగులేదు మనిషి నీరసించి పోయాడు. ఇందిర చదువుకున్నది కాబట్టి అన్ని విషయాలు తెలుసు కావున క్రమబద్ధంగా అన్ని పరిచర్యలు చేయసాగింది. ఇందిర పరిచర్యలమూలంగా త్వరలోనే కోలుకున్నాడు అన్నయ్య. ఇందిర గుణగణాలనుచూసి, ఆమె ప్రవర్తననుచూసి సంతోషపడ్డాడు అన్నయ్య ఆనందంగా ఇందిరను తనొను ఆశీర్వదించాడు. ఆరోజే శాస్త్రయుక్తంగా పచ్చని పెండ్లి పందిట్లో జరిగింది తమ పెళ్ళి. అన్నయ్య వదినల కళ్ళలో ఆనందబాష్పాలు తమిద్దరి జీవితాల్లో రాగ రేఖలు వెంటనే బయలుదేరిపోయారు పట్నానికి డ్యూటీలోకి జీవితం సాఫీగా, హాయిగా, సంతోషంగా దొర్లిపోతోంది

వరండాలో లైటార్పేసి శేఖర్ దగ్గరకువచ్చి ఏమండీ! ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నారు అని అడిగింది ఇందిర


"ఆ నిన్ను గురించేలే" అన్నాడు కొంటెగా శేఖర్ "అలాగేం" అంటూ సిగ్గుతో చిలిపిగా నవ్వుతూ తలవంచుకుంది ఇందిర. నిండు చంద్రుడు ఫక్కుమన్నాడు జవాబుగా ఆమె తలలోని మల్లెలు విచ్చుకున్నాయి అప్రయత్నంగా శేఖర్ నోటినుండి నండూరివారి

"యెనక జల్మంలోన యెవరమో మనమంటి


వసంతకుసుమాకరము.
మధుమేహము.(DIABETES)
అతిమూత్రము మొదలగు వ్యాధులను
పోగొట్టి బలము నిచ్చును.
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము.
ఆలమూరు పోస్టు, చింతలూరు. తూర్పుగోదావరిజిల్లా.
ఏజెన్సీ :- 2, రతన్ బజారు, మద్రాసు-8.

సుఖజీవిత సేవ

భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తి ఒక తార్కాణము.
"మేల్ మాయిల్ మందు"
ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠరోగనివారిణి
భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి
మేహరోగ నివారణ మాత్ర, లేహ్యము.
డా॥ కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
5/22, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.

PAKCO ప్యాక్కో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు
—: ప్రత్యేక లక్షణములు :—
* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు

మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు :
Grams: LAMP K. S. SHIVJI & CO, (Estd 1903)
Phone:3617 పోస్టుబాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1

ఋతుక్రమం ఆలస్యమైతే?
విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన
దేవి పిల్సు వాడండి
దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన క్రమంగాకాక పోయిన బాధతోగూడిన లేక ఆగిపోయినబహిష్టుకు దేవి పిల్సు బాగుగ గుణం ఇచ్చును


GRAMS ORCAS (ESTD 1946) PHONE 55352